


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం 7 మే, 2025




# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వర్షాకాలంలోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం బ్యూరో/ కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ మే -6: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలు అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట- అశ్వారావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

2లో



# 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

- ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు అందజేత
- ఈ ఏడాది ఇప్పటి వరకు 227 మంది లొంగుబాటు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బేషరతుగా జనజీవన స్రవంతిలోకి రావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. హేమచంద్రపురంలోని జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ చేయూత ద్వారా ఆదివాసి గ్రామాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన 14 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు తెలిపారు. లొంగిపోయిన 14 మంది సభ్యుల్లో ముగ్గురు మహిళ సభ్యులు కూడా ఉన్నట్లు వివరించారు.

2లో..




# మైనర్ బాలిక అదృశ్యం...

- కేసును నానబెడుతున్న పోలీసులు
- మా కూతురు బతికుందా..? చనిపోయిందా..?
- డైలామాలో తల్లిదండ్రులు
- జిల్లా ఎస్పీని కలవకుండా అడ్డుపడుతున్నా ఎస్పీ కార్యాలయ సిబ్బంది

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- పిల్లి గుడ్డిదైతే... ఎలుక ఏదో చూపిస్తూనే ఉంటది. ప్రజలు గుడ్డితనం వదిలేస్తే... అవినీతి నాయకులు, అధికారుల ఆటలు సాగవనే మాట నూటికి నూరు పాళ్ల నిజం. తమ కన్న పేగు తప్పిపోయిందయ్యా అని కంప్లయింట్ పెట్టి సుమారు మూడు నెలలు కావస్తున్నా రికవరీ చేయలేని వారి మధ్య బతుకుతున్నాం మనం. అసలు ఆ ఆడబిడ్డ బతికుందా... లేక చనిపోయిందా అనే సంధిగ్ధంలో తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారు.

2లో



## సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని

# సీఎం రేవంత్‌ను కోరిన మంత్రి తుమ్మల

- సీతారామ ఎత్తిపోతల పథకానికి సవరించిన అంచనాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి
- ఎన్ఎస్పి కాలువల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయించాలి
- పెద్దవాగు, వెంగళరాయసాగర్ ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని సీఎంకు వినతి

ఖమ్మం సూర్య బ్యూరో : గత సెప్టెంబర్ మాసంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పోటెత్తిన వరదలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దెబ్బతిన్న మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు.

వివరాలు 2లో..

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయాలి

- పది ఎకరాలకు ఒక ఫామ్ పాండ్ తప్పనిసరి..
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా త్వరితగతిన రూపొందించాలి
- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో పురోగతిలో ఉన్న ఇంకుడు గుంతల నిర్మాణం, పామ్ పాండ్స్ నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ల పై అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

4లో

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన

మొదటి పేజీ తరువాయి



ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. నేలపట్ల గ్రామంలో పెండింగ్ అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దినేని స్వర్ణ కుమారి,ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహాశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు సి డి సి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, ఆఫీసుద్దీన్, రామిరెడ్డి బజ్జూరి వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాజీ సర్పంచ్ చెన్న మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్‌ను కోరిన మంత్రి తుమ్మల



మొదటి పేజీ తరువాయి

గత సెప్టెంబర్ మాసంలో కురిసిన అకాల వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్పిఎల్ కాలువలు పలుచోట్ల గండిపడి దెబ్బ తిన్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న నెల రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా వీటిని మరమ్మత్తులు చేయించాలని కోరారు. అదేవిధంగా అశ్వరావుపేట మండలంలో అకాల వర్షాలు కురిసిన కారణంగా పోటెత్తిన వరదలతో పెద్దవాగు ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడంతో పాటు బండ్ తెగిందని, దీని తాత్కాలిక మరమ్మత్తుల కోసం వెంటనే మూడు కోట్ల 50 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పెద్ద వాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మత్తులకు 90 కోట్లు రూపాయల నిధులు కావాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారని ముఖ్యమంత్రి కి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో ని ఖమ్మం జిల్లాలో 2600 ఎకరాలు సాగు అవుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ రేషియో ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద వాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయించాలని కోరారు. అలాగే చంద్రుగొండ మండలం సీతా గ్రామంలోని వెంగళరాయసాగర్ ప్రాజెక్టు కూడా అకాల వర్షాల వల్ల దెబ్బతిందని దీని మరమ్మత్తుల కోసం కూడా నిధులు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి నది జలాలు అందించేటువంటి సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలను మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ( ఎస్ ఆర్ ఎల్ ఐ పి)ని చేపట్టిందని గతంలో ఇచ్చిన అంచనాల ప్రకారం పనులకు ఆమోదం తెలిపిందని, రివైజుడు అంచనాల ప్రకారం అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం మొత్తం సవరించిన అంచనాలు పరిపాలనా ఆమోదం కోసం ఆర్థిక శాఖ వద్ద పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. తక్షణమే రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పరిపాలన పరమైన అనుమతులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి సాగునీరు ఇచ్చేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి– కృష్ణా జలాలు పరవళ ్ళ తొక్కనున్నాయి. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్ జిల్లాలో సైతం గోదావరి జలాలు పరుగులు పెడుతాయన్నారు. సీతారామ ఎత్తిపోతలు, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణాలతో తన కల సాకారం దిశగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే ఈ ప్రాజెక్టుల పూర్తి చేయడం కోసం మంత్రి తుమ్మల తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. బీడు భూములను సస్యశ్యామలం చేసి 10 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించడమే సంకల్పంగా ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా సీతమ్మసాగర్ సీతారామ ప్రాజెక్టులు నిలవనున్నాయి. ప్రాజెక్టులపై టీఏసీ కీలక అనుమతులపై సమావేశం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వా పురం మండలంలో గోదావరిపై సీతమ్మ సాగర్ బ్యారేజీ, బ్యారేజీ వెనుక జలాల ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తి పోతల పథకాల ప్రాజెక్టులకు టిఏసి అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఇతర అనుమతులు లభించాయి.

### ఖమ్మం గుమ్మంలో సీతారామం....

ఖమ్మం గుమ్మంలో సీతారామ ప్రాజెక్టు పరవళ్ళు తొక్కించడం మంత్రి తుమ్మల రాజకీయ కల. ఆయన కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగుతుంది. సీతారామ ప్రాజెక్టు తన దశాబ్దాల రాజకీయ జీవితానికి మైలురాయిగా తుమ్మల పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు లు పూర్తయితే గోదావరి



కృష్ణాజిల్లాలు పరవళ్ళు తొక్కనున్నాయి. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్ జిల్లాలో సైతం గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరిపై సీతమ్మ సాగర్ బ్యారేజీ, బ్యారేజీ వెనుక జలాల ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తి పోతల పథకాల ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ఏన్కూర్ లింకు కెనాల్, సత్తుపల్లి లింకు కెనాల్ ద్వారా లక్షలాది ఎకరాలు సాగు నీరు పుష్కలంగా అందనుంది.

# 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి



లొంగిపోయిన వారిలో ఏసిఎం కేడర్ సభ్యులు ఇద్దరు, మావోయిస్టు పార్టీ సభ్యులు నలుగురు, మిలీషియా సభ్యులు ముగ్గురు, కేఏఎంఎస్, విలేజ్ కమిటీ సభ్యులు ఐదుగురు ఉన్నారన్నారు. లొంగిపోయిన వారిలో 13 మంది చత్తీస్ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూసురు, గంగలూరు చెందిన వారని, ఒక మహిళా మావోయిస్టు మాత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిందని తెలిపారు. లొంగిపోయిన వారికి ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున 3.50 లక్షలు తక్షణ సహాయం కింద అందజేసినట్లు తెలిపారు. గతంలో కూడా వీరి కార్యకలాపాలు మొత్తం చత్తీస్ఘడ్ రాష్ట్రానికే పరిమితం అయ్యాయన్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యుల ఆలోచన విధానం మారిందని తెలిపారు. అందుకు అనుగుణంగానే పెద్ద సంఖ్యలో ఈ ఏడాది మావోయిస్టులు లొంగిపోతూ జనజీవన స్రవంతిలోకి వచ్చేస్తున్నారని తెలిపారు. ఆపరేషన్ చేయూతలో భాగంగా భద్రాద్రి జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ కు చెందిన 81 బెటాలియన్, 141 బెటాలియన్ బృందాలు ఆదివాసి గ్రామాలలో పర్యటిస్తూ అక్కడి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు చేస్తున్నారని వివరించారు. దీంతో వారిలో మెల్లిమెల్లిగా మార్పు వస్తుందని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీసు శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని పెద్దసంఖ్యలో మావోయిస్టులు, వారి సానుభూతిపరులు అజ్ఞాతాలను వీడి ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు నిర్ణయించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలు, నగదు ప్రోత్సాకాలకు ఆకర్షితులై వివిధ కేడర్లో ఉన్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన వారికి రావాల్సిన ప్రతిఫలాలను ఏమాత్రం జాప్యం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున తక్షణమే అందించేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషిని గ్రహించిన మావోయిస్టులు ఇక్కడ లొంగిపోతున్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో పనిచేసిన 227 మంది కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజల్లో ఉన్న ఆదరణ, నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయిందని అన్నారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటు ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటూ ఒక రకమైన విధ్వంసానికి పాల్పడుతున్నారన్నారు. ఆదివాసి ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంతరించే ప్రదేశాలలో మందుపాతరలను అమరుస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొంతమంది అమాయక ఆదివాసి గిరిజనులను పోలీసుల ఇన్ ఫార్మర్ నేపంతో చంపడం, హింసించడం లాంటివి చేస్తున్నారన్నారు. మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల తరపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోదాం అనుకునేవారు తమ దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని జిల్లా అధికారుల వద్ద గాని సంప్రదించవచ్చునని తెలిపారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టు సభ్యులకు పునరావసం, జీవనోపాధి కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందించాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాత్ కుమార్ సింగ్, 81 బి.ఎన్ ఆర్.ఎస్ శర్మ,141 బి.ఎన్ కమల్ వీర్ యాదవ్, చర్ల సిఐ రాజువర్మ, ఎస్సై నర్సీ రెడ్డి పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అదృశ్యం....

మొదటి పేజీ తరువాయి

ఈ చిక్కుముడి గురించి తెలుకోవాలంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని ఓ మైనర్ బాలిక తప్పి పోయిందంటూ గత మూడు నెలల క్రితం అశ్వాపురం పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అశ్వాపురం సీఐ అశోక్, పోలీస్ స్టేషన్ చుట్టూ నాటి నుండి నేటి వరకు ఆ తల్లిదండ్రులు చెప్పులరిగేలా తిరిగినా ఇప్పటి వరకు ఆ కేసులో ఎలాంటి పురోగతి జరగక పోవడం సిగ్గు చేటు. మరికొన్ని కథనాల ప్రకారం అదే ఊరిలో ఒక అబ్బాయితో అదృశ్యమైన బాలిక ప్రేమ వ్యవహారంగా ఉందని తెలుస్తోంది. ఇలాంటి పూకార్లు షికార్లు కొడుతున్నా... పోలీసులు ఎందుకు రంగంలోకి దిగి మిస్సింగ్ కేసును ఛేదించడంలో అలసత్వం వహిస్తున్నారో అర్థంకాని మిస్టరీగా మారింది. బాలిక అదృశ్యమై మూడు నెలలు కావస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని మండల ప్రజలు, రాజకీయ నాయకులు, పలువురు మండిపడుతున్నారు.సూర్య పత్రికల్లో మరిన్ని కథనాలతో త్వరలో...

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోరాట ఫలితమే కొత్త బస్సులు : చంద్ర అరుణ



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోరాట ఫలితమే ఇల్లెందుకు రెండు కొత్త బస్సులను అందించారని రాష్ట్ర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ, టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పేర్కొన్నారు. బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లెందు పట్టణ కమిటీ ముఖ్య సమావేశం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్టు భవనంలో పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బస్సు డిపోల ముందు అనేకసార్లు ఆందోళన ఫలితంగానే ఈరోజు ఇల్లందు బస్సు డిపోకు రెండు బస్సులు కేటాయించా రన్నారు. మారుమూల ప్రాంతాలైన రొంపేడు, మిట్టపల్లి, ధర్మారం, మసి వాగు, మాణిక్యారం, కొమరారం నుండి ఇల్లందు బస్సు వేయాల్సినటువంటి అవసరం ఉన్నద న్నారు. టేకులపల్లి మండలంలోని బోడు, కారేపల్లి మండలంలోని మాణిక్యారం, చీమలపాడు మాదారం, వరంగల్, భూపాలపల్లి,హైదరాబాద్ రూట్‌లలో ప్రయాణికులకు సరిపడా బస్సులను నడపాలనీ కోరారు. బస్టాండ్‌లో డీజిల్ బంక్ మంజూరు కావడం సంతోష దాయకమని వెంటనే దాని వినియోగంలోకి తెచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు వేముల గురునాథం, పిల్లి మల్లేష్, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, హమాలీ యూనియన్ నాయకులు అనబత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూడ్చి పెట్టిన మృత దేహాన్ని వెలికితీసి శవ పరీక్ష

### సిఐ,తహశీల్దార్ సమక్షంలో పంచనామా





జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – జూలూరుపాడు ఎస్సీ కాలనీకి చెందిన కత్తి అరవింద్(26)ఇటీవల మృతి చెందాడు.అరవింద్ మృతిపై అనుమానాలు ఉన్నాయని అతని తండ్రి కత్తి రాములు ఈ నెల 4న పోలీసులకు ఫిర్యాదు చేసాడు.రాములు ఫిర్యాదు మేరకు జూలూరుపాడు తాహాశీల్దార్ కె స్వాతి బిందు సమక్షంలో పోలీసులు శవ పంచనామా నిర్వహించారు. కొత్తగూడెం ఫోరెన్సిక్ నిపుణులు రమణమూర్తి ఆధ్వర్యంలో మృతదేహానికి శవ పరీక్షలు చేసారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి ని వివరణ కోరగా వెల్లడించారు. అరవింద్ ఏప్రిల్ 7న ఒక్కసారిగా స్పృహతకు గురవడంతో కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్సకు తరలించారని, పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఖమ్మం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారని, పరిస్థితి విషమించడంతో ఏప్రిల్ 16వ తేదీన అరవింద్ మృతి చెందాడని, అతని మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి రాములు ఫిర్యాదు చేయగా శవ పంచనామా నిర్వహించి పరీక్షలు చేసినట్లు తెలిపారు.శవ పరీక్షల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. శవ పరీక్ష పంచనామా కార్యక్రమంలో ఎస్సై బాదావత్ రవి, ఆర్ఐ సిహెచ్ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, హరిబాబు, పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జాబితాలో అనర్హుల వివరాలు తెలపండి

### ఇల్లందుమున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణంలోని వివిధ వార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో ఎవరైనా అనర్హులు ఉంటే వెంటనే తెలియజేయాలని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.మొత్తం 1900 మందికి పైగా అర్హులు ఉండగా అందులో మన మున్సిపాలిటీకి మొదటి విడతగా 357 మందికి మంజూరు చేయడం జరిగిందని, వార్డుల్లో వచ్చిన దరఖాస్తులు,జనాభా ఆధారంగా వార్డుల వారీగా టార్గెట్ ఫిక్స్ చేయడం జరిగిందన్నారు.ఈ జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు మీకు తెలిస్తే ముందుగా తమకు తెలియపరచాలని, అట్టి వాటిని తొలగించడానికి అవకాశం ఉంటుందని, జాబితాలో ఉన్నది అర్హులా, అనర్హులా అన్నది మాత్రమే చూడాలని, వీరు కాకుండా ఇంకా అర్హులు ఉన్నారు కానీ మొదటి విడత లోనే అందరికీ ఇచ్చేంత టార్గెట్ రాలేదని,కాబట్టి మిగతా జాబితాలోని అర్హులను దశలవారీగా తదుపరి గుర్తించడం జరుగుతుందని శ్రీకాంత్ పేర్కొన్నారు. అయితే పనులు ప్రారంభమయ్యాక తర్వాత కాలంలో కూడా అనర్హులని తెలిస్తే అప్పుడు కూడా వారి పేర్లను నిలిపివేస్తామని, ప్రస్తుతం చూడాల్సింది ఉన్న జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించడం మాత్రమేనని, ఇట్టి ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. లబ్ధిదారులు తమ సిబ్బందికి కానీ, కమిటీ సభ్యులకు కానీ డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని, ఈసారి ఇందిరమ్మ ఇల్లు రాని వారికి వచ్చే సంవత్సరం అవకాశం అవుతుందన్నారు.

# గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు సర్వేను కార్యదర్శులు పారదర్శకంగా నిర్వహించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు 3500 మంజూరు చేస్తున్నారని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు గద్దల రమేష్ మంగళవారం మాట్లాడుతూ గ్రామాలలో నివసిస్తున్నటు వంటి పేద ప్రజలు, భూమి, ఇండ్లు లేని నిరుపేదలను ఒకటికి రెండుసార్లు పంచాయితీ కార్యదర్శులు ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో పారదర్శకంగా ఎంపిక ఉండాలని ఎంపిక చేసిన పేర్లను ప్రతి పంచాయితీ నోటీస్ బోర్డ్ లో పెట్టాలన్నారు. ఎవరైనా ఎవరి పేరైనా అర్హత లేకుండా ఉన్నట్లయితే ఆ పంచాయితీకి సంబంధించిన కార్యదర్శులను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్‌ని కోరారు.ఈ ప్రజా ప్రభుత్వంలో, ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉచిత బస్సు ప్రయాణం,మహిళ పేరుమీద ఇందిరమ్మ ఇండ్లు, ఇందిర క్రాంతి పథకం కింద ఆర్టీసీ నూతన బస్సులు, డ్వాక్రా రుణాలు ఇలా అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు, పేదల సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యపడుతుందని గద్దల రమేష్ అన్నారు.

# ఇల్లెందు డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభం



### ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 – 26 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సర అడ్మిషన్లు పొందుటకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కళాశాల ప్రత్యేకతలను తెలియజేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు అని, ఈ కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన ప్రతి సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, అన్ని విభాగాలలో పీహెచ్డీ, నెట్, సెట్ వంటి అర్హతలతో అపార అనుభవం కలిగిన అధ్యాపక బృందం ఈ కళాశాల ప్రత్యేకత అని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ లాబ్స్, టాస్క్ ల్యాబ్, వర్చువల్ క్లాస్ రూమ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, సైన్స్ విద్యార్థులకు ప్రయోగశాలలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజేతలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన క్రీడా ప్రాంగణం ఉన్నదని, క్రీడల యందు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే వివిధ క్రీడల్లో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నామని, స్కాలర్ షిప్, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరు మేనేజ్మెంట్ హాస్టల్స్ సదుపాయం ఉన్నట్లు తెలిపారు. సుమారు 4వేల పైచిలుకు గ్రంథాలతో కూడిన అతి పెద్ద గ్రంథాలయం, విద్యార్థిని, విద్యార్థులకు విద్యార్థులకు ఫిట్నెస్ కొరకు వేరువేరు జిమ్ సౌకర్యం, విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం వంటి సకల సౌకర్యాలు కల ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంతమని, ఇంటర్మీ డియట్ సెకండియర్ పాస్ అయిన విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో అడ్మిషన్ తీసుకొని తమ పిల్లల భవిష్యత్తు కోసమై ఆలోచన చేయాలని, ఈ ప్రాంత విద్యావంతులు, ప్రముఖులు, కళాశాల శ్రేయోభిలాషులు, కళాశాల అడ్మిషన్ల ప్రక్రియలో సహకరించాలని కోరారు. కళాశాలను రాబోయే కాలంలో రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తానని, రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఈ కళాశాలకు తీసుకురావాలంటే ముందు అడ్మిషన్లు చాలా ముఖ్యమని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కళాశాలలో అడ్మిషన్ల కొరకై ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య 9908222961, కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు 9959932070, కళాశాల అడ్మిషన్స్ మెంబర్స్ బి. సరిత 8522810271, డాక్టర్ జి .శేఖర్ 8317644101, దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ పి. లక్ష్మణరావు 9963880471 మొబైల్ నెంబర్స్ లలో సంప్రదించాలని తెలియజేశారు.

# వేసవి శిక్షణా శిబిరాన్ని సందర్శించిన ఎంఇఓ



అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకోసం నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని మండల విద్యాధికారి ప్రసాదరావు మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు అందించే శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ వేసవి శిబిరాన్ని వినియోగించు కోవాలని, ఇతర గ్రామాలలో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరైనా శెలవులకు వచ్చి ఉన్నట్లయితే ఈ వేసవి శిబిరాన్ని వినియోగించుకోవచ్చునని అన్నారు. ఈ శిబిరంలో ఆటలు నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు పిహరిత, ఉపాధ్యాయులు కిషోర్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పిఇటి రాజు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చొరబాటు దారులను వెనక్కు పంపాలి

### బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత



ఇల్లందుటౌన్,సూర్య( మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు,అక్రమ చొరబాటు దారులు ఎవరైనా ఉంటే పరిశీలించి వారిని వెనక్కు పంపాలని పట్టణ బీజేపీ కమిటీ కోరింది. దీనిలో భాగంగా మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశం మేరకు, ఇల్లందు పట్టణ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కోటా రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు .ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, శాసనాల రామయ్య,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్,మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత,జార్పుల రాం చందర్ ,శివకుమార్ ఖండేల్ వాల్,రేవల్ల నాగరాజు, సూర్యవంశి శుక్లాల్ , రాజ్ కుమార్ పాసి, నరసింహారెడ్డి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉన్నదని కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, అందులో భాగంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని దానికి వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు మండలంలోని సిహెచ్సి, రొంపేడు, కొమరారం పి. హెచ్.సి డాక్టర్ ల కు సమ్మె నోటీసును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబీ తో పాటు వీరన్న, వజ్జ సుశీల,సుగుణ,చంద్రకళ, మజహరి,విజయ,హైమావతి, తాళ్లూరు కృష్ణ, రమణ, విజయ,మల్లేశ్వరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంపై అమెరికా విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని ఏఐయుకేఎస్ డిమాండ్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - భారతదేశంపై అమెరికా విధిస్తున్న సుంకాలను దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో ఈనెల 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే డిమాండ్స్ డే ధర్నా జయప్రదం కు సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భానోతు ధర్మ మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న భారీ సుంకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాలపై ప్రధాని మోడీ మౌనం వహించడం పట్ల అంతరం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగాల వీరభద్రం, మండల కార్యదర్శి తోటకూర నరేష్,బోడ రత్న,కాలం సరస్వతి,బుజ్జి,హరి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ త్రివేణి పాఠశాల విద్యార్థులకు పాల్వంచ సీఐ ప్రశంసల వెల్లువ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ పాల్వంచ పట్టణ సీఐ సతీష్ మంగళవారం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకునేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తూ ఉంటారని వారి ఆశయాలు నెరవేరేలా ప్రణాళిక యుతంగా పట్టుదలను కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ,ఇన్చార్జ్ దయానంద చారి, అఫ్జల్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్ , సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అను బోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముంబాయి జియోగ్రాఫికల్ ఎక్స్పర్ట్ చే అవగాహన కార్యక్రమం



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు మంగళవారం పాల్వంచ అను బోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటి ముంబై నుండి వచ్చినటువంటి సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ జిఐఎస్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం)బేసిక్స్ మీద ట్రైనింగ్ ఇచ్చి, జిఐఎస్ను ఉపయోగించి వివిధ రకాల మ్యాప్స్ తయారు చేయటం మరియు వాటి ద్వారా ఆరోగ్యం , వ్యవసాయ రంగాలలో జిఐఎస్ ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంజనీరింగ్ విద్యార్థులు, మెడికల్ కళాశాల,విద్యార్థులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఐఐటి ముంబై ద్వారా ఇంటర్ షిప్ చేసే విధంగా ప్రోత్సహించటం జరుగుతుంది అని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు బుధవారం కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి





మాస్ లైన్ ఆధ్వర్యంలో జీపీల ఎదుట ధర్నాలు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొమరారం, పోచారం, పోలారం, బోయ తండా, మాణిక్యారం, మసి వాగు, ముత్తారపు కట్ట గ్రామపంచాయతీల లో అర్హులైన ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామపంచాయతీల ముందు ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్నాలను ఉద్దేశించి సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజన్న ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ నాయకులు మాజీ ఎంపీటీసీ అజ్మీర బిచ్చన్న లు మాట్లాడుతూ కొమరారం, పోచారం, పోలారం, బోయితండా, మాణిక్యారం, మాసివాగు, ముత్తారపు కట్ట గ్రామపంచాయతీ ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నియమించిన ఇందిరమ్మ కమిటీ ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు కేటాయించి అర్హులైన నిరుపేదలకు మొండి చేయి చూపారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒంటరి మహిళలకు వితంతు, వికలాంగులకు, గుంట వ్యవసాయ భూమిలేని నిరుపేదలకు, కూలీలకు మొదటి విడతలో ఇందిర ఇండ్లను కేటాయించమని ప్రభుత్వం నిబంధనలు ప్రకటిస్తే, వాళ్ల ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలకు వ్యతిరేకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగిందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. చేయని పక్షంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర వెంకన్న,బుర్ర రాఘవులు,కోరం ముత్తక్క, ఎలుగు శాంతారావు, చొప్పదండి రాములు, శ్రీరామ్ కోటన్న, జూకంటి గాంధీ,మేడం రాంబాబు, శ్రీరామ్, వీరన్న, ఎదలపల్లి సావిత్రిఅక్క,బుర్ర లక్ష్మయ్య, చందావత్ బాలు, గద్దం రవి,లస్కర్ రామ్మూర్తి, తులసి,బండారిసత్యం, అజ్మీరా రామ్, పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

సీఐటీయూ మండల కమిటీ



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, కార్మికులకు హాని తలపెట్టే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ ప్రతులు ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులకు నిర్ణీత పని గంటలు, కనీస వేతనాలు అంటూ ఏమీ ఉండవని, యాజమాన్యాల దయ దాక్షిణ్యాలపై బ్రతకాల్సి వస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను మార్చాలని, ఏ కార్మికుడు, ఏ కార్మిక సంఘం సవరించాలని ప్రభుత్వానికి నివేదించకపోయినా కార్పొరేట్ల మెప్పు కొరకు పట్టు పట్టి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని అన్నారు. ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదానికై మున్సిపాలిటీ కార్యాలయం, వినాయకపురం, గుమ్మడివల్లి పిహెచ్సిల్లో ఆశా వర్కర్లు, మున్సిపాలిటీ వర్కర్ల సమావేశాన్ని నిర్వహించి సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ నరసింహారావు, నాయకులు నాగేంద్ర, సత్యనారాయణ, రత్నకుమారి, నాగమణి, శుభాని, సుజాత, వెంకటమ్మ, లక్ష్మీ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం అశ్వారావుపేటతో పాటు మండలంలోని కన్నాయిగూడెం గ్రామాలలో పర్యటించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ అశ్వారావుపేటలోని పేటమాలపల్లిలో సర్వేనెంబర్ 911, కన్నాయిగూడెం గ్రామ పరిధి సర్వేనెంబర్ 152లకు సంబంధించి అటవీ, రెవెన్యూ శాఖల జాయింట్ సర్వే పూర్తయినదని, ఇట్టి జాయింట్ సర్వేలో అటవీ, రెవెన్యూ భూములలో వచ్చిన సమస్యలను అటవీ అధికారులతో చర్చించి సమస్యలను నివృత్తి చేసి అర్హులైన రైతులందరికి భూభారతి చట్టం 2025 ప్రకారం నూతన పట్టాదార్ పాస్పుస్తకాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గోగులపూడి గ్రామంలో వెదురు బొమ్మలు చేయు కళాకారులను కలిసి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించుటకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ గుబ్బలమంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అన్ని కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి ఎకరానికి ఐదు ఇంకుడు గుంతలు అర ఎకరానికి మూడు ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే వర్షం నీరు నిలువ ఉంటాయో గుర్తించి అటువంటి చోట ఎక్కువ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతల నిర్మాణాలు ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని వ్యవసాయానికి యోగ్యమైన భూముల్లో నీటి కుంటల నిర్మాణానికి మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడున్నర లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నదని దానిలో పదో వంతు 34 వేల నీటి కుంటలు త్రవ్వకాలు చేపట్టాలని, 10 ఎకరాలకు ఒక నీటి కుంట తప్పనిసరిగా ఉండాల్సిందే అని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ సిబ్బంది మరియు వ్యవసాయ అధికారులు సమన్వయంతో నీటికుంటలకు మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నీటి కుంటల నిర్మాణం చేపడతామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా నీటి కుంటల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మునగ సాగు చేసి విజయం సాధించిన రైతుల గురించి చెప్పాలన్నారు.జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతకం చేసిన జాబితాను ప్రతిరోజు వార్డు, గ్రామ మరియు మండల స్థాయి నివేదికలను అందించాలన్నారు. పూర్తి అయిన జాబితాలను ఇన్చార్జ్ మంత్రి అనుమతి కొరకు ప్రతిరోజు పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, ఇతరులకు తోడ్పాటు అందించాలి .....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి**

**-ప్రభుత్వ విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వెనుకబడిన తరగతుల బాలుర, బాలికల కళాశాలల వసతి గృహములలో 2024-25 సంవత్సరములో ఇంటర్మీడియెట్ చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంటర్ లో సి.హెచ్. త్రివిక్రమ్ 958/1000, కె. రేష్మ 957/1000 మార్కులు సాధించి నందుకు, మెమెంటో తో పాటు ఒక్కొక్కరికీ పది వేల రూపాయిల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవం తంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సు లోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కె. రవిబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ ఎస్సైను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

**బోనకల్, మే 06 సూర్య (మేజర్ న్యూస్):**



బోనకల్ నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన పొదిల వెంకన్నను మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై కు శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ పార్టీ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున్ రావు, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, నాయకులు ఇటికల శ్రీనివాసరావు, గుగులోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సండ్ర ఆశీర్వాదాలు, పరామర్శలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలం లో పర్యటించి విఎం బంజర్ గ్రామంలోని కిన్నెర బాలాజీ కుమారుడు వివాహం ఇటీవల జరగగా నూతన దంపతులను ఆస్వీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. విఎం బంజర గ్రామానికి చెందిన వేముల రాములను పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల మరణించిన రామచంద్ర బంజర గ్రామానికి చెందిన మరకాల శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకటరావు, వంగ గిరిజపతి, వంగ సురేష్, వేముల నరసింహారావు, వేముల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- ఎస్సై రమేష్ కుమార్.**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎర్రుపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. రమేష్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చట్టాన్ని ఎవరు చేతుల్లో తీసుకోవద్దని, పేకాట, కోడిపందాలు, బెట్టింగులు ,గంజాయి రవాణా, ఇసుక, రేషన్ బియ్యం అక్రమ దందా లకు పాల్పడే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని, మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి కంకణ బద్ధులై ఉండాలని ఆయన అన్నారు.

# పలువురు సీఐల బదిలీ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

జిల్లా కేంద్రంలోని ఖమ్మం వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సీఐ లను బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ఖమ్మం ట్రాఫిక్, వన్ టౌన్, త్రీ టౌన్, టాస్క్ ఫోర్స్, సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిఐలు ఉన్నారు. ట్రాఫిక్ సిఐ జె మోహన్ బాబును ఖమ్మం త్రీటౌన్ కి, అక్కడ విధులు నిర్వహిస్తున్న దోమల రమేష్ ను టాస్క్ ఫోర్స్ కి బదిలీ చేశారు. టాస్క్ ఫోర్స్ ఏ రామకృష్ణను హైదరాబాద్ ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. అదే విధంగా ఐజి కార్యాలయంలో వెయిటింగ్ లో ఉన్న తాటిపాముల కరుణాకర్ ను ఖమ్మం వన్ టౌన్ కు బదిలీ చేయగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వి ఉదయ్ కుమార్ ను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ కు బదిలీ చేశారు. టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వహిస్తున్న మరో సిఐ ఎన్ తిరుపతిని, సిఐ బాలాజీ ని హైదరాబాద్ ఐజి కార్యాలయంలో రిపోర్ట్ చేయవలసిందిగా ఉత్తర్వులో పేర్కొన్నారు.

# గ్రానైట్ లీజ్‌ను రద్దు చేయాలి

**-చెరువుమాధారంలో బాధితులు రిలే నిరహార దీక్షలు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని చెరువుమాధారం లో దళితులకు చెందిన భూములను గ్రానైట్ కు లీజ్ కు ఇవ్వటాన్ని నిరసిస్తూ మంగళవారం క్వారీ వద్ద రిలే నిరహార దీక్షలను ప్రారంభించారు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామంలో దళితులకు చెందిన భూములను లబ్ధిదారులకు తెలియకుండా గ్రానైట్ కు లీజ్ కు ఇచ్చారని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బాధితుడు నందిగామ విద్యాసాగర్ మాట్లాడుతూ...దళితుల భూములను సమాచారం లేకుండా..ఎలాంటి నోటీసులు లేకుండా గ్రానైట్ కు ఇవ్వటం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. తమకు చెందిన భూములకు కనీసం పట్టాలు ఇవ్వకుండా కొంత మంది అడ్డుకుంటున్నారని అన్నారు.మొత్తం 15.36 ఎకరాలు భూమి ఉండగా... అందులో 1994 లో 5 ఎకరాలను రద్దు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న దళితుల భూమి ని రెవిన్యూ అధికారులు ఎన్ ఓసి ఇవ్వటంపై మండిపడ్డారు. తమకు న్యాయం జరిగే వరకూ రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాధితులు వెంకటరత్నం, నాగేశ్వరరావు,అబ్రహం,జయమ్మ,ఉప్పలి,రవి పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా పోట్రు లక్ష్మయ్య అండ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పోట్రు ప్రవీణ్**




**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 6 :**
మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మునిగంటి పుల్లారావు కుమారుడు చిరంజీవి శ్యామ్ జన్మదిన వేడుకలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ హాజరై చిరంజీవి శ్యాం కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బారీ కేక్ కట్ చేసి మితాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్దినేని లోకేష్ రావు తాళ్లూరి రామారావు మద్దినేని భాస్కర రావు మునిగంటి బాబు ఏపూరి మురళి బాడిస భాస్కర్ మద్దినేని చలపతి ప్రవీణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పది పాసైన విద్యార్థులను సన్మానం

**-మంచిగా చదివి ఉన్నతిగా ఎదగాలి..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
పది పాసైన విద్యార్థులు.. భవిష్యత్ చదువుల్లో మంచిగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని, ఉన్న ఊరికి..కన్నవారికి పేరు తీసుకురావాలని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య అకాంక్షించారు. ఇటీవలే ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలకు చెందిన సురభీ సుశ్వాంతి, రేపాకుల సాహితీ, పోతురాజు అస్మిత, ఐతగాని సరస్వతి, డి. శ్రావణి, మాదారపు శ్రీజ, దారావత్ సచిన్, ద్రావిడ్ జితేందర్ మరి కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు మంగళ వారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెండ్ర అంజయ్య, మరో పూర్వ విద్యార్థి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులందరికీ స్వీట్లు పెట్టి అభినందించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెండ్ర అంజయ్య మాట్లాడుతూ పది పాస్ అయినా విద్యార్థులు ఇంటర్ మీడియట్ లో చేరబోతున్నారని, ఇంటర్ యువత భవిష్యత్ కు పునాది వేసే మొదటి అడుగు లాంటిదని అన్నారు. ఇప్పటి వరకు చదివింది ఒక ఎత్తు అయితే ఇంటర్ మీడియట్ ఒక ఎత్తు అని, మీ భవిష్యత్ ను పరిగణంలోకి తీసుకొని మంచిగా కష్టపడి, ఇష్టంతో చదువుకోవాలని కోరారు. మంచి చదువులతో ఉన్నతిగా ఎదగాలని ఆకాంక్షించారు. మంచి మార్కులతో, ఉన్నత చదువాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యా యులు చంద్రశేఖర్, ఎస్. రాజా, ఎం. నిరజా గ్రామస్థులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దు**
**-ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా ఉండాలి**
**-కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి**
**-ఖమ్మం రూరల్ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):/గుదిమళ్ళ మే-06:
రైతులు ఆందోళన చెందవద్దని, పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామంలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లో ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో పాటు, మరికొందరు రైతులు ట్రాక్టర్ కు అమర్చిన ఫ్యాన్స్ ద్వారా వడ్లను శుభ్రపర్చే విధానం కలెక్టర్ పరిశీలించారు. రైతులు స్వచ్ఛందంగా ఇంత నాణ్యమైన వడ్లలను తీసుకువచ్చారని, తాలు, తరుగు పేరుతో ఏలాంటి కోత విధించకూడదని సెంటర్ నిర్వాహకులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు. గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా రప్పించామని, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు .ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.





# అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలి...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు.**
**-నగరంలోని 46వ డివిజన్ లో సిసి డ్రైన్స్, కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు తుమ్మల.**

ఖమ్మం (సూర్య బ్యూరో):
అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని 46వ డివిజన్, జూబ్లీపురాలో 33.95 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సిసి డ్రైన్స్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు ప్రజాప్రతినిధులు నిరంతరం పరిశీలన చేయాలని, లోటుపాట్లు ఉంటే, కమిషనర్ దృష్టికి తేవాలని అన్నారు. నగరాన్ని సుందర, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్


ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరింటెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ.14,98,610/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



# టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా అనురాధ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ కు చెందిన ఆవుల అనురాధ నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన న్యాయవాద సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ పదవికి పోటీ చేసి ఘన విజయం సాధించారు. సోమవారం బీసీ సంక్షేమ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ గా విజయం సాధించినందుకు ఆమెను తన క్యాంప్ కార్యాలయంలో సత్కరించి అభినందనలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సింగం జనార్ధన్ కు, కృతజ్ఞతలు తెలియజేశారు.





# జిల్లా యాదవ విద్యావంతులకు ఆహ్వానం

**-జిల్లా యాదవ విద్యావంతుల అవగాహన తరగతులు**
**- చెక్కిలాల మోహన్రావు, పాలగాని ఈశ్వర్.**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
యాదవ విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన తరగతులను పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని లక్ష్య టాలెంట్ స్కూల్లో ఏడవ తేదీ బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా యాదవ విద్యావంతుల వేదిక కమిటీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు యాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చెలికాని వెంకట్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసిసి ప్రతినిధి నాగ సీతారాములు యాదవ్, మాజీ డిసిజిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు. దశాబ్దాలుగా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న వారు జనాభా లెక్కలు లేకుండా తమకోసం 10శాతం అగ్రకుల రిజర్వేషన్లు తెచ్చుకొని మార్చబోమని చెబుతూనే రాజ్యాంగ మూలాలను ఒక్కొక్కటిగా మారుస్తున్న కుట్రను ఎదుర్కోవాలని యాదవ విద్యావంతులు వేదిక వివేకం కాయ విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ సంరక్షణ, రిజర్వేషన్ రక్షణ, ప్రజాస్వామ్య సంరక్షణ ప్రాధాన్యతగా విద్యావంతులు చర్చించి అవగాహనకు రావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో యాదవ సంఘం నాయకులు, విద్యావంతులు అవగహన తరగతులకు రావాలని చెక్కిలాల మోహన్ రావు, పాలగాని ఈశ్వర్,కొప్పుల గోవిందరావు,కొప్పుల రంగారావు, బోలె సాంబయ్య, కొసల శ్రీనివాసరావు, కర్రి కుటుంబరావు లు విద్యావంతుల వేదిక జిల్లా స్థాయి అవగాహన తరగతులకు ఆహ్వానం పలుకుతున్నారు.



# పారదర్శకంగా యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక......

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -ప్రతి విభాగంలో కేటాయించిన యూనిట్ల లో 1:2 నిష్పత్తిలో జాబితా అందించాలి
### -కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్











ఖమ్మం (సూర్య బ్యూరో): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్ధిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజీ రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు. యువ వికాసం పథకం లబ్ధిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితాను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.

యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్ధిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు......



### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
### -నిరుపేదలైన లబ్ధిదారులకు డ్వాక్రా ద్వారా రుణాలు మంజూరు చేయాలి
### -కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో): నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.పైలెట్ గ్రామాలలో 878 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, 409 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించామని, 370 లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందని అన్నారు. మిగిలిన గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వివరించారు. మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన ఇళ్ల పురోగతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ఒక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ముందు సంబంధిత లబ్ధిదారులకు, మేస్త్రీ లకు మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటిని ఎలా నిర్మించుకోవాలో హౌజింగ్ శాఖకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.మండల కేంద్రాలలో జరుగుతున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి వివరాలు ప్రతి వారం రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం 4 విడతల్లో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని, మొదటి విడత పెట్టుబడి పెట్టలేని నిరుపేదలు ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని, పైలెట్ ప్రాజెక్టు లో దాదాపు 300 పైగా పేదలకు అందించామని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులతో చర్చించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, డబ్బు సమస్య ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి అప్ లోడ్ చేస్తారని, వీటిని అసిస్టెంట్ ఇంజనీర్, డీ.ఈ. క్షేత్ర స్థాయిలో ధ్రువీకరణ చేస్తారని, జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాత ప్రభుత్వానికి వెళ్లి లబ్ధిదారులకు చెల్లింపులు జరుగుతాయని అన్నారు. వివాదాలకు తావు లేకుండా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలని, ఖమ్మం జిల్లాలో డబ్బులు లేని కారణంగా గ్రౌండ్ చేయకుండా ఎవరు వేచి చూసేందుకు వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి అవసరమైన వారికి డ్వాక్రా రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాకు 14 వేల 763 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే, 10 వేల 921 దరఖాస్తులు సర్వే చేసి 9 వేల 150 దరఖాస్తులకు అర్హత ఉందని తేలిందని తెలిపారు. తుది లబ్ధిదారుల జాబితా ర్యాండమ్ గా చెక్ చేసి అర్హులకు మాత్రమే జాబితాలో చోటు కల్పించారా లేదా గమనించి వివరాలు అందించాలని అన్నారు.ర్యాండమ్ చెక్ పూర్తి చేసుకున్న తర్వాత ఎంపిక చేసిన అర్హుల జాబితాను ఆమోదం తీసుకొని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇళ్ల కేటాయింపు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఈఈ హౌసింగ్ బి. శ్రీనివాస్, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ కల్లూరు రాంచందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్ లకు మండలాల కేటాయింపు పూర్తి......

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు





ఖమ్మం (సూర్య బ్యూరో): హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్ లకు మండ లాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్థవ తంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.కామేపల్లి మండలానికి డి. నగేష్, నేలకొండపల్లి మండలానికి వి. లింగా, రఘునాథపాలెం మండలానికి జి. పుష్ప, చింతకాని మండలానికి టి. సుప్రియ, తల్లాడ మండలానికి షేక్ అస్మా, ఏన్కూరు మండలానికి బి. స్నేహ, కల్లూరు మండలానికి ఎన్. సాయి పవన్, వేంసూరు మండలానికి ఎం. శ్రీనివాస్, ముదిగొండ మండలానికి బి. సతీష్, ఎర్రుపాలెం మండలానికి పి. గోపి, సత్తుపల్లి మండలానికి వి. పవన్ కళ్యాణ్, పెనుబల్లి మండలానికి వై. కమల్ ప్రసాద్, కూసుమంచి మండలానికి ఏ. రవి, తిరుమలాయపాలెం మండలానికి కే. మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు. అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని, అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని, వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిఇ లు, ఉన్నారు.

# పంచాయితి భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### -ప్రజావసరాలకు అనుగుణంగా పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతం
### -ఎస్టీఎస్డీఎఫ్ నిధులు రూ 20లక్షలతో నూతన భవన నిర్మాణం
### -మండలం అభివృద్ధికి కోట్ల రుపాయాలు తీసుకు వచ్చా, -ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం భూమి పూజ చేసారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఎమ్మెల్యే అన్నారు. జూలూరుపాడు మండల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను కేటాయించి పనులను పూర్తి చేసామని, మరికొన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఎస్టీఎస్డీఎఫ్ ద్వారా రూ 20 లక్షల నిధులను కేటాయించి నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. పంచాయితీ నూతన భవనాన్ని మూడు నెలల్లో పూర్తి చేయాలని ఐటిడిఏ అధికారులను ఆదేశించారు. రాబోయే రోజులలో మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్, బస్ సెల్టర్ నిర్మాణం చెపడుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీతారామ ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ నిర్మాణాలు చేపట్టి చెరువుల ద్వారా ప్రతి ఎకరానికి నీళ్లు ఇస్తామని హామిఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని, ప్రజా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయన్నారు. గృహాలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రూ 2లక్షల లోపు రైతు రుణమాఫీ, రైతు భరోసా,వంట గ్యాస్ పై రూ 500 ల సబ్సిడీ వంటి అమలవుతున్న పథకాలే అందుకు నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. రాజీవ్ యువ వికాసంతో యువతను వ్యాపార రంగంలో స్థిరపడెందుకు ప్రోత్సహిస్తున్నామని, రాష్ట్ర ప్రజలు, యువత అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేయూతనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ కె స్వాతి బిందు,ఎంపీడీఓ డి కరుణాకర్ రెడ్డి,ఎంపీఓ తులసిరామ్,పంచాయతీరాజ్ డిఇ నాగేంద్ర, పంచాయతీరాజ్ ఏఈ కార్తీక్ రెడ్డి, ఐటిడిఏ డిఈ మధుకర్,ఏఈఈ యశ్వంత్,సీఐ ఏ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై బి రవి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ డి మధుసూదన్ రావు,మండల పార్టీ నాయకులు రొకటి సురేష్, గోసు రామకృష్ణ నాయుడు, నున్నా రంగారావు, నర్వనేని పుల్లారావు,యల్లంకి చిన్న నాగేశ్వరావు,వెల్పుల నర్సింహారావు ,రామిశెట్టి నాగేశ్వరావు,నున్న క్రిష్ణయ్య,ధారవత్ రాంబాబు, గుగులోత్ బాలాజీ, హలావత్ రఘు, మెంతుల క్రిష్ణ, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి

**– పందురి వీరబాబు**



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలలో అర్హులైన వారికి మాత్రమే ఇండ్లను ఇవ్వాలని మండలం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధ రైతు సంఘం డివిజన్ నాయకులు, పందురి వీరబాబు డిమాండ్ చేసారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వీరబాబు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు 5, 10, 15 ఎకరాలు భూములు ఉన్న వారికే ఇండ్లను కేటాయించారని ఆరోపించారు. నిరుపేదలైన వారికి ఇండ్లను కేటాయించలేదని ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ అధికార నాయకులు, వారికి అనుకూలంగా కొంతమంది పేర్లను నమోదు చేసారని ఆరోపించారు. అసలు ఇళ్ల స్థలాలు ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఎంతోమంది ఉన్నారు. వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లను కట్టించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నాగమణి, జుంజునూరు ముత్యేశ్వరి, పాలగడి సత్యవతి, పెళ్లూరు జగదీష్,నాగపల్లి, పాల్గొన్నారు.

# సింగరేణి జే.వి.ఆర్ గనిని సందర్శించిన సెక్యూరిటీ అధికారి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సింగరేణి కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మంగళవారం సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గనిని సందర్శించారు. గతంలో ఏరియా సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు స్థానంలో నూతనంగా విధులు చేపట్టి సత్తుపల్లి జే.వి.ఆర్ ఓ.సి సందర్శించిన సెక్యూరిటీ అధికారి అభిలాష్ కు జే.వి.ఆర్ సెక్యూరిటీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం అభిలాష్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ జమెదర్ బందెల విజయేందర్, మల్లేష్,



సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్, రవీందర్ రెడ్డి, ఎం. జోసెఫ్, కే.ఎస్.వి.వి నారాయణ,ఎస్.కె సుభాని, మోతుకూరి రవి, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ గుర్రం రామకృష్ణ, కొక్కెర గద్ద నగేష్, నక్క శ్రీనివాస్, సెక్యూరిటీ గార్డ్స్ పాలకుర్తి లక్ష్మయ్య, పత్రా రాజా, ఏలూరి శివ, సత్యనారాయణ, కిషోర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన డీపీఓ చంద్రమౌళి

### -పలు కార్యాలయాల్లో ఇంకుడు గుంటల పరిశీలన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పలు పంచాయతీల్లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మంగళవారం పర్యటించారు. దీనిలో భాగంగా మ ండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంటలను పరిశీలించారు. కొమ్ముగూడెం, శంబుని గూడెం,అనంతారం,గుండెపుడి,జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించారు. మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని డిపిఓ మండల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ తులసీరామ్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థికి డి.ఈ.ఓ ప్రశంసలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థి ముత్యాల అఖిలేష్ 600 మార్కులకు గాను 592 మార్కులతో జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలిచాడు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ విద్యార్థిని మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో మిగిలిన విద్యార్థులు విశాల్, శ్రీవిద్య, తన్మయ సాయి, ఇతర విద్యార్థులను ఉద్దేశించి డీ.ఈ.వో భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి సేవలు అందించాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, బోధించిన ఉపాధ్యాయులను యాజమాన్యాన్ని కొనియాడారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీధర్ విద్యార్థులను అభివృద్ధి చేస్తూ, తమ పాఠశాలలో పోటీ పరీక్షల్లో గెలుపొందే విధంగా కార్యాచరణ రూపొందించడం, దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలను బోధించడం వలన ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించ గలిగామన్నారు. పాఠశాలల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ, ఈ ఫలితాలలో తమ తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలలకు చెందిన విద్యార్థులలో 600 మార్కులకు గాను



590 ఆపైన ముగ్గురు, 580 నాపైన 130, 570 ఆ పైన 489 550 ఆపైన 1585 మంది విద్యార్థులు సాధించారని, తమ పాఠశాల విద్యాసంస్థలలో అనుసరిస్తున్న పాఠ్య ప్రణాళిక ద్వారానే ఇటువంటి ఫలితాలు రావడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం చేతన్ మాదూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ టి. ఎల్.ఎన్. శర్మ , వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, ఐ.పి.ఎల్ ఇన్చార్జ్ రాజ శేఖర్ రెడ్డి, డీన్ కె.వి.ఆర్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దేవరపల్లి క్షేమం



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 6 :** బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, దేవరపల్లి పట్టాభి రామ్ ప్రయాణిస్తున్న టువంటి కారు నల్గొండ జిల్లా చౌటుప్పల్ వద్ద అదుపుతప్పి రోడ్డు డివైడర్ ఢీకొనడంతో కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఈ ప్రమాదంలో పట్టాభి కారు డ్రైవర్ కు కాళు విరిగిపోగా అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించడం జరిగింది, వైద్యులు వైద్య పరీక్షల అనంతరం పట్టాభి రామ్ హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ చేయడం జరిగింది, డ్రైవర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు పర్యవేక్షణలో వైద్య సేవలు జరుగుచున్నాయని వారు తెలిపారు.

# జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని





### -కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి తుమ్మల వినతి

### -సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

### -కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి తుమ్మల కేంద్రమంత్రి గడ్కరి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ రహదారుల అభివృద్ధితో ప్రగతికి బాటలు పడుతాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలంగాణ ప్రభుత్వ పక్షాన మంత్రి తుమ్మల కోరారు. జాతీయ రహదారుల అభివృద్ధితో రాష్ట్రాల మధ్య సంబంధాలు పెరగడంతో పాటు ప్రధానంగా వాణిజ్య, పర్యాటక రంగాలు విశేషంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణంతో రాష్ట్రాల మధ్య దూరా భారం తగ్గుతుందని, అలాగే రెండు తెలుగు రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి కి వివరించారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే కి రెండు వైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల పరిసర నియోజక వర్గ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు. జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వయా వైరా మీదుగా 100 కిలోమీటర్ల జాతీయ రహదారికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభం కావడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం వల్ల రెండు రాష్ట్రాల మధ్య దూర భారం తగ్గుతుందని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇరు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు దూర భారం తగ్గించిన వారం అవుతామని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నందున ప్రయాణికులకు కూడా మెరుగైన సౌకర్యం అందుతుందన్నారు. ప్రపంచంలో రెండవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు అవుతుందని ఇక్కడికి వచ్చి చదువుకునే విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి గనులకు కొలువై ఉన్న కొత్తగూ డెంకు జగ్గయ్యపేట నుంచి జాతీయ రహదారి నిర్మాణం వల్ల ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడు తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి రాష్ట్ర మంత్రి తుమ్మల వివరించారు. ఖమ్మం కొరివి రోడ్డు నుంచి అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఏడు కిలోమీటర్ల లింకు రోడ్డు ను అనుసంధానం చేయాలని కోరారు. ఈ లింకు రోడ్డు వల్ల ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఖమ్మం చుట్టూ ఉన్న నియోజకవర్గాల ప్రజలు ఖమ్మం నగరానికి సులువుగా దూర భారం తగ్గించుకొని చేరుకోవడానికి వీలుంటుందని చెప్పారు. మంత్రి తుమ్మల అడిగిన జాతీయ రహదారుల పనులకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

## మే 8న జాబ్ మేళా నిర్వహణ ....

### -జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 8న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎం.ఆర్.ఎఫ్. కంపెనీ లో మెకానిక్ ఆపరేటర్ గా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో పని చేయుటకు ఆసక్తి, అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు, 8వ, 9వ, 10వ తరగతి నుండి 12 వ తరగతి అర్హత, ఐ.టి.ఐ. అర్హత గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 17 వేల 500 రూపాయలు ఉంటుందని అన్నారు. మొత్తం 550 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## డయాలసిస్ బాధితునికి గౌసుద్దీన్ ఆర్థిక సాయం ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే) సింగరేణి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీ చెందిన డయాలసిస్ బాధితునికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం ఆర్థిక సాయం చేశారు. అంబేద్కర్కాలనీకి చెందిన చిలుముల రాములు కొంత కాలంగా డయాలసిస్వ్యాధితో పడుపడుతున్నాడు. నల్గురు ఆడపిల్ల ఆ కుటుంబంలో భార్యభర్తల రెక్కాలపైనే ఆధాపడి ఉంది. ఇంటికి పెద్దదికైన చిలుముల రాములు డయాలిసిస్ వ్యాధి వారం వారం రక్త మార్పిడి చేయించుకోవల్సి వస్తుండటంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు పడుతుంది. విషయం తెలుసుకున్న మానవతావాధి అయిన గౌసుద్దీన్ రాములు ఇంటిని సందర్శించి అతనికి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. త్వరగా కోలుకోవాలని ధ్యైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో డొంకెన రవీందర్, ఎండీ.ఖలిలూల్లాఖాన్, తాళ్లూరి కోటి, భూక్యా చందునాయక్, ఎల్లబాయి, వెంకటి తదితరులు పాల్గన్నారు.

## సమగ్ర భూ సర్వే నిర్వహిస్తేనే భూ సమస్యలకు పరిష్కారం

### - భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ కార్డు మంజూరు చేయాలి.

### -రక్షిత కౌలు దారి చట్టం అమలు చేయాలి., - రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు-

### -రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**






రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతు సమస్యల న్నీ పరిష్కారమవుతాయని ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తొలుత సమగ్ర భూ సర్వే నిర్వహిస్తేనే భూ సమస్యలు పరిష్కారమవుతాయి తప్ప ధరణి,భూభారతి పేర్లు మార్చినంత మాత్రాన రైతుల భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కావని సమగ్ర భూ సర్వే నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు గొల్లపూడి పెద్ద కోటేశ్వర రావు అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొంతు జనరాంబాబు మాట్లాడుతూ 1948 వ సంవత్సరంలో ఖాస్ర పహాణీ రికార్డును అమలుపరిచారని అనంతరం1971 ఆర్ఓఆర్ చట్టం, వన్ బి రికార్డుల ఆధారంగా అధికారులు పనులు చేశారని అన్నారు.2017 లో భూ ప్రక్షాలన అమలు పరిచారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 ధరణి పోర్టల్ ను తెర పైకి తీసుకుని వచ్చి రైతు సమస్యలు ప్రక్షాళన చేయకుండా మరింత జటిలం చేశారని, రైతుల భూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభించలేదని విమర్శించారు. భూముల ధరలు పెరగడం ధరణీ పోర్టల్ వలన భూ సమస్యలు జటిలమైనా యు తప్ప పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరును మార్చి భూ భారతి పోర్టల్ ను తీసుకుని వచ్చారని పోర్టల్ లు పేర్లు మార్చినంత మాత్రాన రైతుల సమస్యలు పరిష్కారం కావని సమగ్ర భూ సర్వే నిర్వహిస్తేనే భూ యజమాన్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. 1950 రక్షిత కౌలుదారు చట్టం,2011 లైసెన్స్ సాగు దారుల చట్టం అమలు చేయాలని, భూ యాజమాన్య హక్కులు కలిగివున్న రైతులతో పాటు కౌలు రైతులకు బ్యాంకు రుణం,సబ్సిడీ, ప్రభుత్వ సహాయం అందించాలని తెలిపారు. సాదా బైనామ దరఖాస్తులు 2020 అక్టోబర్ 10 నుంచి 2020 నవంబర్ 11 వరకు ఆన్ లైన్ చేసిన దరఖాస్తులను పరిశీలించి పాస్ పుస్తకాల మంజూరు కొరకు సెక్షన్ లో మార్పు చేయాలని డిమాండ్ చేశారు.2014 సంవత్సరం వరకు తెల్ల కాగితాల పై క్రయ వి క్రయాలు పొందిన రైతులందరికీ ఉపయోగపడే విధంగా చట్టాలలో మార్పు తేవాలని అన్నారు. ఐదు ఎకరాల లోపు భూమి విస్తీర్ణం కలిగిన రైతులకు ఉచితంగా పాస్ పుస్తకాలు అందించాలని కోరారు, భూ భారతి చట్టం లో పట్టాదారు కాలం తోపాటు అనుభవదారు కాలాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర%శీ%లో గ్రామ కంఠం, సీలింగ్,భూదాన, దేవదాయ భూములకు సాగులో ఉన్న రైతులకు పట్టా దార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. వందలాది ఎకరాలకు ప్రభుత్వ సహాయం కాని, బ్యాంకు రుణాలు కాని అందక రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జాగీర్థార్, జమిందార్ ల పేర్లు శాశ్వతంగా భూ రికార్డులు నుంచి తొలింగిచాలని డిమాండ్ చేశారు,భూ రికార్డుల సవరణ, రిజిస్ట్రేషన్,మ్యూటిషన్ తప్పులకు రెవిన్యూ అధికారులు పై ఎటువంటి చర్యలు ఉండవనే రూల్ ను పూర్తిగా తొలిగించి వారిని బాధ్యులు చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ ఈనెల 19 వ తారీకున మండల కేంద్రమైన ఎర్రుపాలెం లో జరగనున్న మండల స్థాయి రైతాంగ సదస్సును విజయవంతం చేయాలని రైతులను కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ రైతు సదస్సులు నిర్వహిస్తున్నామని పార్టీల కతీతంగా ఈ సదస్సును విజయవంతం చేయాల్సిన బాధ్యత రైతులందరిపై ఉందన్నారు. ఈ సదస్సుల లో వచ్చిన రైతంగ సమస్యలు పరిష్కారం కోసం మండల,జిల్లా కార్యాలయల ముందు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు భవిష్యత్తులో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు, రైతు సంఘం నాయకులు, నల్లమోతు హనుమంతరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, మందడపు ప్రభాకర్, గోధుమ వెంకటేశ్వరరావు, షేక్ కరీం, కన్నెబోయిన శ్రీను, షేక్ లాలా,దివ్వెల వీరాంజనేయులు, షేక్ గాలిబ్ రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బోనకల్ మే 06 సూర్య(మేజర్ న్యూస్):**
భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బోనకల్, మధిర తహశీ ల్దార్ లు అనిశెట్టి పున్నం చందర్, రాచబండి రాంబాబు లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి(ఆర్వోఆర్) చట్టం అమలులో భాగంగా జిల్లాలో బోనకల్ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసింది. మంగళవారం రెండవ రోజు మండలంలోని తూటికుంట్ల, సీతానగరం గ్రామాలలో అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించి, రశీదులు అందజేశారు. భూ సమస్యలపై తూటికుంట్లలో 91, సీతానగరంలో 29 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధరఖాస్తులు పరిశీలించి త్వరలోనే భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతులు



రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకుంటే భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ లు నవీన్ కుమార్, రెవిన్యూ సిబ్బంది రంజిత, కోటేశ్వరి, విజయరాజు,నాగార్జున రెడ్డి, నాగరాజు, నర్సమ్మ, పంచాయితీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

## – మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా నిలబడాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పొట్లపల్లి ప్రసాద్ ఇంటి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ తారీఖున తల్లాడ మండలం మిట్టపల్లిలో కేటీఆర్ పర్యటనను పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని బహిరంగా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. గ్రామాల్లో ఐకెపి సెంటర్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి ధాన్యం కొనుగోలు సెంటర్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సందర్భంగా పార్టీ క్యాడర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకటరావు, చెక్కిలాల మోహన్రావు, కోటగిరి సుధాకర్ బాబు, కనగాల సురేష్ బాబు, గోదా చెన్నారావు, లగడపాటి శ్రీను, కోప్పుల





గోవిందరావు, లక్కినేని వినీల్, వంగా గిరిజాపతిరావు, తేజావత్ తావు నాయక్, కొప్పుల రంగారావు, షేక్ గౌస్, పానెం నాగేశ్వరావు, కొత్తగుండ్ల అప్పారావు, పొట్లపల్లి ప్రసాద్, వంగ సురేష్, మల్లెల శ్రీనివాసరావు, బాబురావు, మద్దెల బాలకృష్ణ, మరకాల చంటి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయి మందిరం 30వ వార్షికోత్సవం

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**
స్థానిక పట్టణంలోని సాయి నగర్ లో ఉన్న శ్రీ షిరిడి సాయి మందిరం 30 వార్షికోత్సవం శ్రీ బ్రహ్మసూత్రాత్మక శ్రీ భవాని శంకర్ స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు 1995 సంవత్సరం స్వయంగా స్థల నిర్ణయం చేసిన చోట విగ్రహ ప్రతిష్ట జరిపి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాలాభిషేకాలు పంచామృత స్థానాభిషేకం నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు బాబా వారికి పంచామృత స్థానాభిషేకం నూతన వస్త్రాలంకరణ హారతి నిర్వహించారు మందిరంలో భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బాబా వారి ఉత్సవిగ్రహమునకు శ్రీ భవాని శంకర్ స్వామి వారికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం,అష్టోత్తర పూజలు నిర్వహించారు అనంతరం 12 గంటలకు బాబా వారికి మధ్యాహ్న హారతి నిర్వహించారు తదుపరి భక్తులకు మందిరంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మహిళ కౌంటర్ ను 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత రాయల అన్నపూర్ణ వజినేపల్లి



సునీత రాయల రోజా రాయపూడి రజిని ప్రారంభించారు.రెండో కౌంటర్ ను ఆలయ కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ మందిర కమిటీ సభ్యులు తలపురెడ్డి గోపాల కృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు మోహన్ రెడ్డి తదితరులు ప్రారంభించారు ఈ అభిషేకకార్యక్రమాల్లో శ్రీరామనేని శ్రీనివాసరావు నల్లమోతు లక్ష్మీనారాయణ పెనుగొండ ఉపేందరరావ్ సరిత రంగ సత్యనారాయణ చెరుకూరు శ్రీనివాసరావు మిట్టపల్లి నరసింహారావు కోసూరి శ్యామ్ తదిరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యంగింజను సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తాం....

## సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్

**చింతకాని మే 06:సూర్య(మేజర్ న్యూస్):**



ప్రజా ప్రభుత్వంలోరైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తుందని సహకార పరపతి సంఘం డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్ అన్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిన్నమండవ గ్రామంలో రైతులు కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని సొసైటీ సీఈవో యలమూడి శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు.ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు.నాగులవంచ సహకార పరపతి సంఘం ద్వారా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.కాశిమాల ప్రకాశం, బండి కృష్ణ, మోర్ల లక్ష్మణ్, డోకుపర్తి రామారావు,పర్చగాని వెంకటి,కాశిమాల వెంకటి,రాచకొండ వీరయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎండిన మోడు...ఎవరికీ మూడేనో..

**వైరా టౌన్(సూర్య న్యూస్):- మే 06**



వైరా మధిర ప్రధాన రహదారిపై ఎండిన చెట్ల మోడులు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి.ప్రధాన రహదారి వెంట ఉన్న కొన్ని చెట్లు ఎండిపోయి ప్రమాదాలకు నిలయంగా మారాయి. మరికొన్ని చెట్లు మానులుగా మారి రహదారిపై కొమ్మలు విరిగిపడుతూ ప్రమాదానికి కారణంగా మారుతున్నాయి.గాలి దుమ్ముల సమయంలో వాహనదారులు రహదారిపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని రెబ్బవరం గ్రామీణ బ్యాంకుకు దగ్గరగా ప్రధాన రహదారిని ఆనుకొని భారీ వృక్షం ఎండిపోయి ప్రమాదకరంగా ఉంది.ఎప్పుడు కూలిపోతుందోనని వాహనదారులు బిక్కు బిక్కుమంటూ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.వర్షాలు కురిసే సమయంలో మరింత భీతిల్లుతున్నారు.ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రమాదం జరిగినప్పుడే స్పందించడం అనే ధోరణి కాకుండా ఎండిపోయిన చెట్ల రూపంలో ప్రమాదం పొంచి ఉందని గ్రహించి నిర్లక్ష్యం వీడి ఎండిపోయిన చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

# పిహెచ్‌సి వైద్యాధికారి ఆశా వర్కర్ల సమ్మె నోటీస్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే6)స్కీమ్ వర్కర్లకు కనీసవేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికచట్టాలను రద్దు నిరసిస్తూ ఈనెల 20 కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపు మేరకు కారేపల్లి మండల ఆశా వర్కర్లు మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్ కు నోటీస్ అందజేశారు.ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల కనీసవేతనాలు,ఉద్యోగ భద్రత కల్పించటం లేదన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు,వైద్య సర్వేలు నిర్వహిస్తున్న ఆశ వర్కర్ల పట్ల వివక్ష వీడాలని డిమాండ్ చేశారు.ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న జరిగే సమ్మెలో పాల్గనాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో హెల్త్‌వర్కర్స్‌యూనియన్ నాయకురాళ్లు ఎల్లెబోయిన రాధా,జంగ కళ్యాణి, పద్మ, రాజేశ్వరి,ఆదెర్ల దేవకరణ, సిహెచ్.పుష్పలత ఈశ్వరి,మంగ, కుమారి,సరస్వతి,చంద్రమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గన్నారు.

# సింగరేణిలో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టే నాధుడు ఎవరు!?.






**ఎన్ని ఘటనలు జరిగిన యాజమాన్యం మౌనమేమిటి!**

**ఏసీబీ దాడులపై యాజమాన్యం నోరు మెదపదా?**

**మెయిన్ ఆస్పత్రిలో జరిగిన విజిలెన్స్ దాడులపై యాజమాన్యంలో స్పందన కరువు**

**ఏసీబీ దాడులలో చిక్కిన మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ రాజేశ్వరరావు**

**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అనేక రకాలుగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు ఉదాహరణగా మంగళవారం ఏసీబీ దాడులు నిర్వహించగా సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు చిక్కడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. సింగరేణి జరుగుతున్న అక్రమాలపై కిందిస్థాయి ఉద్యోగులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంస్థలో మెడికల్ బోర్డు కు సంబంధించి అనేక అక్రమాలు జరుగుతున్నాయని, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని గత కొన్ని సంవత్సరాల నుండి ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తూనే ఉన్నాయి. అయినా అలాంటి అక్రమాలను అరికట్టడంలో యాజమాన్యంతో పాటు సంస్థకు సంబంధించి విజిలెన్స్ అధికారులు ఒకరకంగా చెప్పాలంటే చేతులెత్తేశారన్న విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ క్రమంలోనే గతంలో సింగరేణి ప్రధాని కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించినప్పటికీ అందుకు సంబంధించిన వివరాలను యాజమాన్యం బయటకు పక్కనేయకుండా గోప్యంగా ఉంచిందనే విమర్శలు ఉన్నాయి

**ఏసీబీ అదుపులో సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు**

సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు ఉద్యోగాలు ఇప్పిస్తానని మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని,బదిలీలు చేయిస్తానని రూ 50 లక్షలు వసూళ్లు చేసాడని, ఆయనతో పాటు మరో బృందంగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఏసీబీ డీఎస్పి వై.రమేష్ కొత్తగూడెం సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ రాజేశ్వరరావు ను అదుపులోకి తీసుకున్నారు. మరి కొంతమంది పేర్లు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. ఏసీబీకి చిక్కిన ఇతనితో సంబంధాలు ఉన్న ప్రతి ఒక్కరిని సమగ్రంగా విచారణ చేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు కార్మికులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ఇతనితో సంబంధాలు ఉన్న ప్రతి ఒక్క సింగరేణి అధికారిని, డాక్టర్లను, నాయకులను, ఎవ్వరిని వదలకుండా నిష్పక్షపాత విచారణ జరిపితే ఎన్ని కోట్లు దోచుకున్నారో ఎంతమంది ఉసురుపోసుకున్నారన్న విషయాలుసమాజానికి అర్థమవుతుందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సింగరేణిలో నిక్కార్సైన కార్మిక నాయకులమని చెప్పుకునే దళారులకు కోట్లాది ఆస్తులు ఎక్కడినుండి సమకూరాయో కూడా సింగరేణి కార్మిక వర్గానికి తెలుస్తుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని కేవలం ఒకరిద్దరిని అరెస్టు చేసి మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేయకుండా సమగ్ర విచారణ జరిపించాలని సింగరేణి కార్మిక వర్గం కోరుకుంటుంది.

# అక్రమ చొరబాటు దారులను వెనక్కు పంపాలి

**బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలో ఎవరైనా పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు,అక్రమ చొరబాటు దారులు ఎవరైనా ఉంటే పరిశీలించి వారిని వెనక్కు పంపాలని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి వినతి పత్రం వినతి పత్రం అందజేశారు. అనంతరం గాంధీ నాయక్ మాట్లాడుతూ పహల్గాంలో భారతీయులపై జరిగిన మరణకాండ దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్, రోహింగ్యా ముస్లింలను దేశం నుండి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు తెలిపారు. మండలంలోని ఎవరైనా అటువంటి వారి ఉంటే వారి వారి దేశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పైడిపాటి రవీందర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, నాయకులు రావుల రాము, పరపతి వెంకన్న, రెడ్డెం నవీన్ కుమార్, తేజావత్ అరుణ, కంచర్ల ధనలక్ష్మి, చంద్రగిరి రమాదేవి, కళావతి, పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ నాయకత్వంలో ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు



**అశ్వాపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా వేడుకలు నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పడిగ సమ్మయ్య, మండల కో ప్రచార కమిటీ కన్వీనర్ వాసం శ్రీకాంత్, సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బీద, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నా రని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మునుముందు పినపాక నియోజకవర్గాన్ని వారి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడపాలని అభిలాషించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, ఊకె ఎర్రయ్య, సీనియర్ నాయకులు కురస నాగేశ్వరరావు, యూత్ నాయకులు ఉల్లోజు భరత్, ముప్పారపు రాము, కోనేటి వీరభద్రాచారి, కొక్కెర్ల సునీత, తులం ముత్తింగం, మోకాళ్ళ శేఖర్, బూరుగడ్డ నాగేశ్వరరావు, ఇందు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్. మైలారంపాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు గురుకులానికి ఎంపిక





**హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**

**అశ్వాపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని జిపిఎస్ మైలారం పాఠశాల విద్యార్థులు గురుకులానికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఉపాధ్యాయుడు కుమార్ రాజా హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైలారం పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు మోకాళ్ళ శ్రీ వరుణ్ ఈసం అశ్విన్ బాబు గురుకులంలో ఐదవ తరగతి లో ఎంపిక కావడం సంతోషకరమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నతమైన విద్యకు మార్గదర్శకమైన గురుకుల పాఠశాలలో అడుగుపెట్టిన విద్యార్థులందరికీ హార్దిక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక విద్యార్థి విజ్ఞానంలో రాణించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు పట్టుదల, కృషి ఫలించి గురుకుల విద్యలో ఎంపిక కావడం గర్వించదగిన విషయమని మీ విజయానికి ఇది ఒక ఆరంభం మాత్రమే నని. మరింత పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వారి భవిష్యత్తు తలరాతను మార్చేందుకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాకు ఇవ్వాలి

**జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయాలి**

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** సీతారామ ప్రాజెక్టు నీటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు వినతిపత్రం అందించారు.గౌని నాగేశ్వరరావు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రారంభమైన ప్రాజెక్టు నీళ్లు రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా తరలించడంతో భద్రాద్రి జిల్లా రైతాంగానికి ఇచ్చే పరిస్థితులు లేవని పాత డీపీఆర్ మార్చి కొత్త డి పి ఆర్ తో ఏజెన్సీ మండలంలో ఉన్న రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఏజెన్సీ ప్రాంతాలకు ఇవ్వాలని పోడు భూములన్నిటిని సాగులోకి తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కోరారు.జూలూరుపాడు మండలంలో శాశ్వత మార్కెట్ లేకపోవడంతో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. రైతాంగ సమస్యలను దృష్టిలో ఉంచుకొని శాశ్వత జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ నిర్మాణానికి కృషి చేయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జూలూరుపాడు మండల కార్యదర్శి వల్లోజు రమేష్, నాయకులు రాములు, కల్తి నరసింహారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయండి

**పోస్టర్ ఆవిష్కరించిన ఏఐయుకేఎస్ నాయకులు**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 8న ఇందిరా పార్క్ హైదరాబాద్ లో జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయాలని ఏఐయుకేఎస్ నాయకులు పిలుపునిచ్చారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆఫీస్ వద్ద పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం, ఆల్ ఇండియా జాతీయ కమిటీ, రైతు.. రైతుకూలీల సమస్యలపై దేశంలో అన్ని రాష్ట్ర కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపులో భాగంగా జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతాంగ అన్నిరకాల పంటలకు(ఎంఎస్ పి)ని చట్టబద్ధం చేయాలని, చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యొక్క పరస్పర సుంకాలకు లొంగొద్దని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని,నూతన వ్యవసాయ మార్కెట్ చట్టంను రద్దు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు నూతన వేతన కేంద్ర చట్టం రూపొందించి అమలు చేయాలని, ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలీ రూ 600 లు ఇవ్వాలని, 2006 అటవీ సమగ్ర హక్కుల చట్టం ప్రకారం పోడు సాగుదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్. రాష్ట్ర నాయకులు జాటోత్ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, శీను లక్ష్మమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యంకు సమ్మె నోటీసును అందజేసిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి లో కూడా ఒక రోజు టోకెన్ సమ్మె ను చేసేందుకు డిమాండ్ల తో కూడిన సమ్మె నోటీసు ను సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్, పి.ఎం.,ఐ.ఆర్) కవితా నాయుడు కు మంగళవారం గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో కలిసి అందజేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి దేశవ్యాప్త సమ్మె కు పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని జోడిస్తూ యాజమాన్యం కు సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని, సింగరేణి లో పని చేస్తున్న కార్మిక వర్గం జరిగే ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. యాజమాన్యం కు ఇచ్చిన సమ్మె నోటీసు లో పలు డిమాండ్ లను పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 1931 లో నిజాం ప్రభుత్వం చేసిన ఒప్పందం మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి కేటాయించాలని, సింగరేణి లో ప్రతిపాదిత బొగ్గు బ్లాక్ ల వేలాన్ని రద్దు చేసి సింగరేణి కి కేటాయించాలని, సింగరేణి లో ఏ పద్దతి లో నైనా ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రైవేటీకరణ చేయరాదని,2003 ఫిబ్రవరి 7 ఒప్పందం ప్రకారం గనులను సింగరేణి యాజమాన్యం నిర్వహించాలని, సింగరేణి లో కార్మికుల కు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి చెల్లించాలని, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, స్కీం కార్మికుల కు జాతీయ కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికుల తో సహా అన్ని వర్గాల కార్మికుల కు రూ 9 వేలు కనీస పెన్షన్ అమలు చేసి సామాజిక భద్రత కల్పించాలని , బోనస్, గ్రాట్యుటీ పరిమితులను తొలగించి పెంచాలని, సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని తదితర సమస్యలపై సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.సారయ్య, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, నాయకులు రమణమూర్తి, మల్లికార్జున్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నకాంగ్రెస్ నేతలు




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కరివారి గూడెం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిసిసి, డిసిసి, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచనల మేరకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.బిజెపి పార్టీ నాయకులు రాజ్యాంగాన్ని,రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ను అవహేళన చేస్తున్నారని నేతలు తెలిపారు.బిజెపి నాయకులు అవలంబిస్తున్న విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,ఓబిసి సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు,ఓబీసీ మండల అధ్యక్షుడు గోపు రామకృష్ణ, తోట శ్రీను,లక్ష్మి నారాయణ, బోడా భాస్కర్, బీమారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, అధ్యయనంపై సాహిత్య పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయం : మంత్రి సీతక్క



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ )–** మరుగున పడుతున్న ఆదిమ తెగ పట్టెడ కోయ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు– అధ్యయనం అనే అంశంపై ఆదివాసి ముద్దుబిడ్డ కరకగూడెం మండలం సమత్ బట్టుపల్లి పంచాయతీ వీరాపురం గ్రామానికి చెందిన కుంజా వరలక్ష్మి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంపీల్ పరిశోధన ఆధారంగా రూపొందించిన పుస్తకాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో ఆవిష్కరించారు. ఆదిమ కాలం నాటి ఆదివాసి తెగలు కాలక్రమమైన మరుగున పడుతున్న తరుణంలో ఆదివాసి ఆణిముత్యం కుంజా వరలక్ష్మి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన జ్ఞానపీఠంలో ప్రాజెక్టు ఫెలో గా ఆచార్య బట్టు రమేష్ పర్యవేక్షణలో పట్టెడ కోయ గిరిజన సాంస్కృతి సాంప్రదాయలు– అధ్యయనం అనే అంశంపై సమగ్ర సాహిత్యంతో గ్రంథాన్ని రూపొందించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సామెత ఆదివాసి ఆడబిడ్డ కుంజా వరలక్ష్మి పట్టుదల కృషికి నిదర్శనం అని అన్నారు. అంతరించిపోతున్న ఆదిమ తెగల చరిత్రకు జీవం పోసి సజీవంగా నిలిపేందుకు తాను చేపట్టిన పరిశోధన అధ్యయన గ్రంథంగా భావితరాలకు అందించి బాసటగా నిలిచారన్నారు. పూర్వకోయ తెగల చరిత్ర ఎంతో విశిష్టత మైనది. అంతటి గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన ఆదివాసీ తెగలు ఒకటి పట్టేడ కోయ పూర్వ చరిత్రను వెలికి తీసి జానపద సాహిత్యానికి మూలం తాను రచించిన పుస్తకం ద్వారా ఈ సమాజానికి పరిచయం చేశారన్నారు. నాటి కోయ తెగల చరిత్రని నేటి సమాజం అనుసరిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. కోయ తెగల జీవన విధానం సంస్కృతి, సాంప్రదాయాలు సాహిత్యంపై భవిష్యత్తులో విస్తృతంగా అధ్యయనం చేపట్టి భావితరాలకు మౌఖిక సాహిత్యాన్ని అందించవలసిన అవసరం నేటితరం విజ్ఞులైన ఆదివాసి సమాజంపై ఉందని తెలియజేశారు. అనంతరం ఎంపీల్ పరిశోధన పర్యవేక్షకుడు తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య బట్టు రమేష్ మాట్లాడుతూ ఆదిమ తెగలైన ఆదివాసులపై విస్తృతంగా పరిశోధనలు చేసి వారి యొక్క పూర్వ చరిత్ర ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, సంగీత కళలను సాహిత్య రూపంలో తీసుకురావడం కోసం తెలుగు విశ్వవిద్యాలయం అన్ని విధాల సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే మరియు జిల్లా పరిషత్ చైర్మన్, ఆదివాసి జేఏసీ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ ఆదివాసీ తెగలు పూర్వకాలంలోనే పని విభజన, సమిష్టి జీవన విధానాన్ని సమాజానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. నేడు విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న యువత ఆదివాసీ తెగల యొక్క పూర్వ చరిత్ర, అధ్యయనం చేసి సాహిత్య రూపంలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నందుకు అభినంది. భవిష్యత్తు కాలంలో పట్టేడ కోయతో పాటు 9 తెగల ఆదివాసి ప్రజల స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి భావితరాలకు సాహిత్యాన్ని అందించవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాల్లో ఉన్నత ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ఆడబిడ్డ కుటుంబం , చదువు సమతుల్యంగా భావించి తెలుగు విశ్వవిద్యాలయంలో వికసించిన విద్యా కుసుమ కుంజా వరలక్ష్మి, వజ్జా నర్సింగరావులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నిజాం కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఆప్కా నాగేశ్వరరావు, రచయిత సామాజిక విశ్లేషకులు శోభ రమేష్, తెలుగు విశ్వవిద్యాలయం సూపరిటెండెంట్ గట్టుపల్లి రాంబాబు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ సాగబోయిన పాపారావు, అరేం అరుణ్ కుమార్, లా స్టూడెంట్స్ సోందే అన్సార్, సోలం అనిరుత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీ పట్టివేత

**687 బస్తాలు... 343 క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం**

**బహిరంగ మార్కెట్ లో రూ.12.35 లక్షలు**

**పోలీసులు అదుపులో నలుగురు వ్యక్తులు**

**మరో నలుగురు పరారీ**

**వివరాలు వెల్లడించిన కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్**




కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్)–నిరుపేదలకు అందించేందుకు ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి అందించే రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు దొడ్డిదారిలో మళ్లించి లక్షలకు లక్షలు అర్జించేందుకు కుటిలప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసుల కళ్ళు కప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దాటించి తెలంగాణ మీదుగా చతిస్గడ్ రాష్ట్రానికి తరలించే క్రమంలో వన్ టౌన్ పోలీసులకు చిక్కారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న లారీని తనిఖీ చేస్తే అసలు విషయం బయటపడింది. ఇందుకు సంబంధించిన వివరాలను వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఎం కరుణాకర్ మంగళవారం విలేకరులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి వెళ్తున్న బియ్యం లారీని సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీ చేస్తుండగా పీడీఎస్ రేషన్ బియ్యంతో ఉన్న లారీని గుర్తించినట్లు తెలిపారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో వన్ టౌన్ ఎస్సై జి విజయ కుమారి తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో సిజి 04 పిఎక్స్ 0717 నెంబర్ గల ఓ కంపెనీకి చెందిన లారీ అనుమానాస్పదంగా రోడ్డు పై వెళుతూ కనిపించిందని, ఇది గమనించిన ఎస్సై ఆ లారీని ఆపి అదుపులోకి తీసుకొని విచారించారనితెలిపారు. ఆ లారీలో నలుగురు వ్యక్తులతో పాటు 687 బస్తాలలో సుమారు 343 క్వింటాల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారని వివరించారు. అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం, లారీతో పాటు నలుగురు నిందితులను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించామని వివరించారు. ఈ పిడిఎస్ బియ్యాన్ని పొరుగు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన పిడిఎస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుంచి కేజీ రూ 12 ల చొప్పున కొనుగోలు చేసి చత్తీస్గడ్, ఇతర రాష్ట్రాలకు ఒక కేజీ రూ.20 చొప్పున అమ్ముకునేందుకు తీసుకుని వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు రూ.12.36 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు నలుగురిపై కేసు నమోదు చేసి, పరారైన మరో నలుగురి కోసం వేగంగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. అదుపులో ఉన్న నలుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా, చింతలపూడి మండలానికి చెందిన చప్పిడి వెంకటకృష్ణ, ఏలూరు జిల్లా, లింగపాలెంకి చెందిన చల్లగుళ్ల రాంమోహనరావు అలియాస్ రాంబాబు, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లా, రాజీమ్ మండలానికి చెందిన లారీ డ్రైవర్ భువనేశ్వర్ సాహు, గరియాబాద్ జిల్లా, రాజీమ్ మండలానికి చెందిన చిత్రంజన్ తారక్ లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. తనిఖీ చేస్తున్న సమయంలో మరో నలుగురు నిందితులు పరారైనట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన చిట్టెల రామ కనకాచారి, మరో లారీ డ్రైవర్ నాగరాజు, పరంప్ ప్రీత్ సింగ్ దంజల్, కృత్తిక గోస్వామిలు ఉన్నారని తెలిపారు. మొత్తం ఎనిమిది మందిపై కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి లోడు బియ్యం లారీని పట్టుకున్నందుకు వన్ టౌన్ పోలీసు సిబ్బందిని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ కన్యకా పరమేశ్వర అమ్మవారి జయంతి ఘనంగా నిర్వహించాలి

### జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్



**కొత్తగూడెం అర్బన్ సూర్య, ( మేజర్ న్యూస్) -** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవత శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం తెలంగాణ నిర్వహించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జారా రమేష్ పులుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అనుబంధంగా ఉన్నయువజన సంఘం, మహిళా విభాగ్ మండల,పట్టణ అధ్యక్ష,. కార్యదర్శులకు కోశాధికారులకు విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని అన్ని మండల, గ్రామాల్లో వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవాలయాల్లోను, ఇతర ఆలయాలను అమ్మవారి చిత్రపటాలు ఏర్పాటు చేసుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లను అగౌరవపరిస్తే ఊరుకోము

### మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** పుణ్యభూమి కర్మభూమి అని చెప్పుకుంటున్నటువంటి భారతదేశంలో పుట్టినటువంటి మహిళకు బిజెపి నాయకుల ఇచ్చేటువంటి గౌరవం ఇంతేనా? అని మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ప్రశ్నించారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశాన్ని తల్లిగా భావించాలి అని చెప్తున్నటువంటి బిజెపి నాయకులు ఈ దేశంలో పుట్టినటువంటి ఆడవాళ్లను గౌరవించడం తెలియడం లేదని విమర్శించారు. అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వంత్ శర్మ మహిళలను అవమానించడం అగౌరవపరచడం అనేది చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. బాధ్యతగలగా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఆడవారి గురించి అగౌరవంగా మాట్లాడటం బిజెపి నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. హేమంత్ విశ్వంత్ శర్మ గతంలో కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు అనుభవించినటువంటి వ్యక్తి అని కాంగ్రెస్ నాయక మహిళలను అగౌరపరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

## ఏరియా సింగరేణి జిఎంకు సమ్మె నోటీసు ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు



**కొత్తగూ డెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు అందులో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన నున్నారని, ఈ సమ్మె సందర్భంగా అన్ని యూనియన్లు చేస్తున్న డిమాండ్ల పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం సహకరించాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె నోటీసును సింగరేణి ఏరియా ఎస్ ఓటు జిఎం కోటిరెడ్డికి సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను కాలరాస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. అనేక సంవత్సరాల నుండి కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటాలు వల్ల కార్మిక చట్టాలను రూపొందించుకొని హక్కులు సాధించుకున్నామని వారన్నారు. అట్టి హక్కులను మళ్లీ తిరగరాస్తు 28 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించే వేసే విధంగా నేటి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారన్నారు . ఒకవైపు ధరలు 400 శాతం పెరిగాయని అందుకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మిక వేతనాలు రోజు రోజుకు దిగజారిపోయి బానిస బతుకుల్లాగా తయారయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు శక్తి పడిపోయి బ్రతుకు బండి లాగ లేని స్థితికి దిగజారిన కార్మిక వర్గం ఒక్క తాటిపైకి వచ్చి మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్, పెద్దబోయిన సతీష్, మడిపల్లి కరుణాకర్, గూడెల్లి యాకయ్య, భాషబోయిన రవి, తాండ్ర విజయ్, ఎం చంద్రశేఖర్ , మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలను స్థానిక జనరల్ అసిస్టెంట్ల తో భర్తీ చేయాలి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** నూతనంగా విడుదల చేసిన సర్కులర్ నందు సర్ఫేస్ లో ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్టులను ఐదు సంవత్సరాల అండర్ గ్రౌండ్ సర్వీస్ చేసినవారే అర్హులుగా సర్కులర్ విడుదల చేయడమైనది. అలాగే సింగరేణి ఏరియాలలో ఏ ఏరియాలో నైనా సర్ఫేస్ లో జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే కచ్చితంగా కంపెనీ మొత్తం జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) వారి సీనియార్టీ ప్రకారంగా చేస్తామని సర్కులర్లో పొందుపరిచారు. అలా కాకుండా స్థానిక ఏరియాలలో(అండర్ గ్రౌండ్) లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లను సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ లుగా భర్తీ చేయాలి. అలా చేయడంవల్ల అండర్ గ్రౌండ్ లో పని చేయుచున్న జనరల్ అసిస్టెంట్లకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను స్థానికంగా అవకాశం ఇచ్చినచో ఉత్పత్తి ఉత్పాదకత పెంచడంలో సఫలీకృతలవుతారు, తద్వారా ఎవరి ఏరియాలో పనిచేస్తున్న జనరల్ అసి స్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగులు వారి ఏరియాలోని జనరల్ అసిస్టెంట్ (సర్ఫేస్) గా కొనసాగించలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ మెమోరండం ఇవ్వడం జరిగింది.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిఎం ఈ మెమోరండం ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారని అన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్ జనప్రసాద్ తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కారానికి యూనియన్ ద్వారా ప్రయత్నం చేస్తానని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మహిళ ఉద్యోగులతో రెస్క్యూలో ట్రైనింగ్ శిక్షణ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని శ్రీ ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్ నందు కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులు వివిధ స్థాయిలలో పని చేయుచున్నారు ముఖ్యంగా నూతనంగా జరిగిన రిక్రూట్మెంట్ లో అండర్ గ్రౌండ్ మైన్ నందు కూడా వివిధ స్థాయి,హోదాలలో విధులు నిర్వహించుటకు మహిళా ఉద్యోగులు సింగరేణి సంస్థ లో చేరారన్నారు. చేరడమైనది. మహిళా ఉద్యోగులతో కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కు ఆసక్తిగల వారితో పద్మావతి ఖని, కొత్తగూడెం ఏరియా, కొండాపురం మైన్, మణుగూరులలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ టీం కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని రెస్క్యూ శిక్షణకు సిద్ధంగా ఉన్న మహిళా ఉద్యోగులకు శిక్షణ పరీక్షలను నిర్వహించి వారిని రెస్క్యూ ట్రైనింగ్ కు సిద్ధం చేస్తామని, రెస్క్యూ ట్రైనింగ్ ను పొందిన వారితో రెస్క్యూ ఆపరేషన్ అవసరమైన సందర్భాలలో వారితో రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొనడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ జిఎం (సేఫ్టీ), ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర్లు, డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ రెస్క్యూ అనంతరామయ్య, ఇతర రిస్క్యూ సభ్యులు, రెస్క్యూ శిక్షణను పొందుటకు వచ్చిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఉచిత సమ్మర్ క్యాంప్ కోచింగ్ క్యాంపు



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ రుద్రంపూర్ లో జిహెచ్ఎస్ బాబు క్యాబ్లో ఉచిత సమ్మర్ క్యాంప్ కోచింగ్ మంగళవారం ప్రారంభించారు.ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ రుద్రంపూర్లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి బాలాజీ అధ్యక్షతన దాదాపు 86 మంది విద్యార్థులతో సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్యాంపులో విద్యార్థులకు యోగ, డాన్స్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్ మరియు ఇండోర్ గేమ్స్ నేర్పబడుచున్నది. ఈ కార్యక్రమంలో యాకయ్య ,మాజీ సర్పంచ్ సాగర్, సాఫ్ట్ బాల్ నవీన్, పెనగడప హై స్కూల్ హెచ్ఎం, చంద్రశేఖర్ ,పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ , వ్యాయామ ఉపాధ్యాయురాలు కవిత ,ధీరజ్ , సి .ఆర్ .పి .రవీందర్ , డాన్స్ మాస్టర్ నరసింహారావు, డ్రాయింగ్ మాస్టర్ రాధ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ, కొత్తగూడెంలో ఉన్న శక్తి సదన్ కేంద్రం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం సందర్శించారు. నిరాధారణకు గురైన బాలికలు, మహిళల కోసం ఏర్పాటు చేసిన శక్తి సదన్ హోమ్ ను సజావుగా నడపాలని తెలిపారు.ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం తీసుకుంటున్న చర్యల గురించి న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మహిళలు, బాలికల సమస్యలను తెలుసుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వారికీ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.